# పీపుల్స్ మార్చ్ మహాపాదయాత్ర ముగింపు సభను విజయవంతం చేయండి



**మధిర,జూన్7(మనం న్యూస్):** మధిర మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్, మధిర పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మిరియాల వెంకట రమణ గుప్తా అధ్యక్షతన పట్టణ, మండల కాంగ్రెస్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో సురంశెట్టి కిషోర్ మాట్లాడుతూమధిర నియోజకవర్గ శాసనసభ్యులు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ శాసనసభ పక్ష నేత మల్లు భట్టి విక్రమార్క ప్రజాసమస్యలపై చేపట్టిన పీపుల్స్ మార్చ్ మహాపాదయాత్ర ఈనెల 25వ తేదీన ఖమ్మం పట్టణంలో ముగియబోతున్న సందర్భంగా ఖమ్మం పట్టణం నందు భారీ బహిరంగ సభ ఏర్పాటు చేయడమైనది ఈ బహిరంగ సభకు కాంగ్రెస్ పార్టీ జాతీయ స్థాయి నాయకులు రాష్ట్రస్థాయి నాయకులు పాల్గొంటున్నారు కావున మధిర మండలం,పట్టణం నుండి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కోరడమైనది.ఈ సమావేశంలో మధిర మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు దారా బాలరాజు, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు తూమాటి నవీన్ రెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అద్దంకి రవికుమార్, మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు దుంప వెంకటేశ్వర్ రెడ్డి,మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు బాణావత్ వెంకటరమణ నాయక్, మండల ఐఎన్టీయూసీ అధ్యక్షుడు కోరంపల్లి చంటి, కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ కర్నాటి రామారావు, పారుపల్లి విజయకుమార్ ,సోషల్ మీడియా కోఆర్డినేటర్ షేక్ జహంగీర్ ,పట్టణ బీసీ సెల్ అధ్యక్షుడు బిట్రా ఉద్దండయ్య, పట్టణ కాంగ్రెస్ నాయకులు మాగం ప్రసాద్, ఆదిమూలం శ్రీనివాసరావు, మోదుగు బాబు, రామారావు, మొదలగువారు పాల్గొన్నారు.

# ప్రజా పోరు గర్జన సభను జయప్రదం చేయండి




**మణుగూరు, జూన్ 7 (మనం న్యూస్) :** జూన్ 11వ తేది ఆదివారం కొత్తగూడెంలో జరుగు ప్రజా పోరు గర్జన సభను జయప్రదం చేయాలని కోరుతూ సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో మణుగూరు మున్సిపాలలో గ్రామాలలో, సిపిఐ మణుగూరు పట్టణ కార్యదర్శి ధు ర్గ్య ల సుధాకర్, గిరిజన సమైక్య రాష్ట్ర ఉపాధ్యక్షులు సోందే కుటుంబరావు మణుగూరు, రాయిగూడెం, గాంధీబొమ్మసెంటర్ ,బాపనకుంట, విఠల్ రావు నగర్ గ్రామంలో కరపత్రాలు పంచుతూ బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరుతూ విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు.ప్రభుత్వం ఇచ్చినటువంటి హామీలు అమలు చేయాలని , పోడు భూములకు పట్టాలి ఇవ్వాలని, గిరిజన బంధు,దళిత బంధు అందరికీ వర్తింపజేయాలని, నిరుద్యోగ నిరుద్యోగ భృతి ఇవ్వాలని ,సొంత స్థలం ఉన్నటువంటి పేదలకు 5 లక్షల రూపాయలు ఇవ్వాలని, తదితరు అనేక డిమాండ్స్ పై జూన్ 11వ తేదీనఆదివారం కొత్తగూడెంలో జరుగు బహిరంగ సభను జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఐ సహాయ కార్యదర్శి ఎస్వి నాయుడు,పట్టణ కార్యవర్గ సభ్యులు, చింతల దసరతం,రాయల బిక్షం, పోతుల వెంకటరెడ్డి,డేగ ల రాము రావులురాములు, మందకోటి, ఐతన బోయిన వెంకన్న,బత్తుల లక్ష్మయ్య,లక్ష్మీవీరమ్మ,బద్రి, కనతాలకోటయ్య, దండుగుల బాబు, రామచంద్రు, చల్లా కాంతారావు, తెల్లం నాగేశ్వరరావు కారం సత్యం, ప ర్షిక రామారావు, పాల్వంచ కామేశ్వరి ,తెల్లం కమల, శ్రీకాంత్,ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు,

# కొత్తగూడెం ప్రాంతంలో ఎంపి నామ విస్తృత పర్యటన



**భద్రాద్రి కొత్తగూడెం, జూన్ 07 (మనంప్రతినిధి):** బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నాయకులు, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు బుధవారం భద్రాద్రి కొత్తగూడెం , పాల్వంచ పట్టణాల్లో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా పలు శుభ కార్యాలకు హాజరయ్యారు. కొత్తగూడెం, హేమచంద్రాపురం,కారుకొండ రామవరం, పాల్వంచ సీతారామపట్నంలలో పలువురు పార్టీ నాయకులను కలుసుకుని శుభాకాంక్షలు తెలిపారు. పలు కుటుంబాలను పరామర్శించారు. అనంతరం రేగళ్ల లో ఇటీవల మరణించిన సోమరాజు మనోహర్ గారి ఇంటికి వెళ్లి ఆయన చిత్ర పటానికి పూల మాల వేసి , శ్రద్ధాంజలి ఘటించి, నివాలర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి, ఓదార్చారు. రామవరంలో మున్సిపల్ చైర్ పర్సన్ కావు సీతా మహా లక్ష్మి అత్త, టీజీబీకేఎస్ కృష్ణ మాతృమూర్తి హైమావతి ఇటీవల చనిపోయారు.ఈ సందర్భంగా హైమావతి చిత్ర పటానికి పూల మాల వేసి, శ్రద్ధాంజలి ఘటించి, సంతాపం తెలిపి, కుటుంబ సభ్యులను పరామర్శించి,సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో జెట్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్ రావు , మున్సిపల్ చైర్ పర్సన్ కావు సీతాలక్ష్మి, సోని, పార్టీ నాయకులు వనమా రాఘవ, సురేష్ గౌడ్, బిక్కసాని నాగేశ్వరరావు ,కొట్టి వెంకటేశ్వర్లు, భీమా శ్రీధర్, గుగులోత్ కృష్ణ, దామోదర్, ఎస్కె మసూద్, కౌన్సిలర్ రావి రాంబాబు,రాజుగౌడ్, కనగాల సత్యనారాయణ, ఎంపీటీసీ తరాల రామమూర్తి, రమణ మూర్తి నాయుడు, నల్లమల సత్యనారాయణ, బండి అంజయ్య, వీరభద్రారెడ్డి పాల్గొన్నారు.

# పాదయాత్ర ముగింపు బహిరంగ సభను జయప్రదం చేయండి



**కారేపల్లి, జూన్7 (మనం న్యూస్) :** సీఎల్పీ నేత భట్టి విక్రమార్క ముగింపు విజయవంతం చేయాలని సింగరేణి మండల అధ్యక్షుడు తలారి చంద్రప్రకాష్ కోరారు. బుధవారం కారేపల్లి ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం, ప్రజా వ్యతిరేక విధానాలు, తెలంగాణ ఫలాలు ప్రజలందరికీ అందడం లేదని, తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి తేవాలని గత 80 రోజులుగా నిర్విరామంగా ఎండను సైతం లెక్కచేయకుండా పాదయాత్ర చేస్తున్న భట్టి విక్రమార్క కు అడుగడుగున ప్రజాదరణ లభిస్తుందన్నారు. ఖమ్మం జిల్లాకు చేరుకొని పాదయాత్ర ముగింపు బహిరంగ సభ భారీగా నిర్వహించడానికి జాతీయ రాష్ట్ర నాయకత్వం చర్యలు తీసుకుంటుందని ఈ సభను విజయవంతం చేసి తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని చాటాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్టి సెల్ మండల అధ్యక్షుడు గోపాల్, ఎస్ సి సెల్ మండల అధ్యక్షుడు మేదరి టోనీ, సొసైటీ డైరెక్టర్ హీరోలాల్, వైరా నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు వినోద్ నాయక్, సురేందర్ మనియార్, షేక్ అప్సర్, హర్ష నాయక్, రాజేష్, తాజుద్దీన్, ఓం ప్రకాష్, సట్టు వీరభద్రం, జానీ, సంగయ్య తదితరుల నాయకులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రాల్లో అన్నప్రాసన వేడుకలు



**వైరా, జూన్ 07(మనం న్యూస్ ) :** తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మండల పరిధిలోని కొండకొడిమ గ్రామ అంగన్వాడి టీచర్ సిహెచ్ సునీత ఆధ్వర్యంలో స్థానిక అంగన్వాడి కేంద్రంలో బుధవారం గ్రామ సర్పంచ్ శ్రీనివాసరావు చేతుల మీదుగా చిన్నారులకు అన్నప్రాసన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో గల చిన్నారులందరినీ అంగన్వాడీ కేంద్రాల్లో చేర్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ షేక్ బీజాన్బీ, వార్డు మెంబర్లు,ఆశా కార్యకర్తలు,చిన్నారుల తల్లులు పాల్గొన్నారు.

# కంటి వెలుగుని సద్వినియోగం చేసుకోండి
## మునిసిపల్ చైర్ పర్సన్ మొండితోక లత



**మధిర,జూన్ 7(మనం న్యూస్ ):** మధిర మున్సిపాలిటీ పరిధిలో 1వ వార్డు నందు'కంటి వెలుగు' కార్యక్రమమును 1వ వార్డ్ కౌన్సిలర్ విజయ్మ ఆధ్వర్యంలో మధిర మున్సిపల్ చైర్ పర్సన్ మొండితోక లత మరియు కమిషనర్ రమాదేవి చేతుల మీదగా బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ లతా జయకర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.ఈ కార్యక్రమం లో మునిసిపల్ కో ఆప్షన్ సభ్యులు రాఘవరావు , కాశీ ,వివిధ హోదాలో ఉన్న ప్రజా ప్రతినిధులు,నాయకులు పీహెచ్సీ డాక్టర్ వెంకటేష్ ,హెల్త్ సూపర్వైజర్, ఏఎన్ఎం లు, ఆశ వర్కర్ లు, మెప్మా ఆర్పీ లు, మునిసిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి బడిబాట, అన్న ప్రాసన



**మధిర,జూన్7(మనం న్యూస్):** మండల పరిధిలోనిమహదేవపురం గ్రామంలో బుధవారం అంగన్వాడి బడిబాట కార్యక్రమం మరియు అన్నప్రాసన కార్యక్రమాలు నిర్వహించారు.బడి కి వెళ్లేవారు బడికి వెళ్లాలని అంగన్వాడికి వచ్చేవారిని అంగన్వాడికి రావాలని గ్రామం మొత్తం తిరిగి తల్లిదండ్రులకు వివరించారు. ప్రభుత్వ పాఠశాలలో అంగన్వాడీలలో చేరినట్లయితే పిల్లలకు పోషకాహారంతో పాటు, పిల్లలకు అవగాహనతో కూడిన విద్యను మరియు ఆటపాటలతో కూడిన కార్యక్రమాలను అమలు చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎన్. బంగారమ్మ, సిడిపిఓ శారద, ప్రైమరీ స్కూల్ హెచ్ఎం భాస్కరరావు, అంగనవాడి టీచర్ ఎచ్. ఉషా, ఏఎన్ఎం జయమ్మ, ఆశాలు గర్భిణీలు బాలింతలు ,గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఊరురా చెరువుల పండగను విజయవంతం చేయండిః కమల్‌రాజ్



**మధిర, జూన్7(మనం న్యూస్):** తెలంగాణ వ్యాప్తంగా నిర్వహిస్తున్న చెరువు పండగ సందర్భంగా నేడు సాయంత్రం మధిర ట్యాంక్ బండ్ పెద్ద చెరువు వద్ద చెరువుల పండగ నిర్వహణ సభ ఏర్పాట్లను పరిశీలించిన జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు.పెద్ద ఎత్తున బతుకమ్మలు తో సాంస్కృతిక కార్యక్రమాలతో చెరువుల పండగ నిర్వహించాలని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.ఈ చెరువుల పండగ కార్యక్రమానికి హాజరుకానున్న ఎమ్మెల్సీ తాతా మధు, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రన్, జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు, రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండ బాల కోటేశ్వరరావు తదితరులు హాజరుకానున్నట్లు తెలియజేశారు.అనంతరం కట్ట మైసమ్మ వద్ద రైతులకు ,ప్రజలకు భోజనాల ఏర్పాట్లు ఘనంగా నిర్వహించాలని సూచించారు. జడ్పీ చైర్మన్ తో పాటుగా సిఐ మురళి, ఏఈ నరేష్ రెడ్డి, సీనియర్ నాయకులు మొండితోక జయకర్, వార్డ్ కౌన్సిలర్ మల్లాది వాసు,ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ రంగశెట్టి కోటేశ్వరరావు, మధిర సొసైటీ చైర్మన్ బిక్కి కృష్ణ ప్రసాద్, పాల్గొన్నారు.

# భద్రాద్రి వైద్యశాలకు ముస్కాన్ గుర్తింపు

## కలెక్టర్ అనుదీప్ హర్షం



**భద్రాద్రి కొత్తగూడెం జూన్ 7 (మనంప్రతినిధి) :** భద్రాద్రి వైద్యశాలకు ముస్కాన్ గుర్తింపు రావడం పట్ల జిల్లా కలెక్టర్ అనుదీప్ హర్షం వ్యక్తం చేశారు. బుధవారం ఐడిఓసి లో కలెక్టర్ ఛాంబర్ లో భద్రాచలం వైద్య శాలకు ముస్కాన్ గుర్తింపు, 14వ తేదీన వైద్య ఆరోగ్య దినోత్సవం నిర్వహణ తదితర అంశాలపై వైద్యాధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయస్థాయిలో మన సేవలకు గుర్తింపు రావడం అభినందనీయమని చెప్పారు. నిరుపేదలు అధికంగా నివసించే గిరిజన ప్రాంత ప్రజలకు ఎనలేని వైద్య సేవలు అందిస్తున్నారని చెప్పారు. వైద్య సేవల్లో నాణ్యతను గుర్తించిన కేంద్ర వైద్య కుటుంబ సంక్షేమ శాఖ ముస్కాన్ ప్రకటించినట్లు చెప్పారు. జనీకా, డాక్టర్ సంజులత వైద్య బృందం ఏప్రిల్ 21, 22 తేదీల్లో భద్రాచలం ఏరియా వైద్యశాలను సందర్శించి వైద్య సేవలను పరిశీలించారని చెప్పారు.ఆసుపత్రిలో పీడియాట్రిక్ ఔట్ పేషెంట్, ఇన్ పేషెంట్ విభాగాలు, నవజాత శిశు సంరక్షణ కేంద్రం, పోషకాహార కేంద్రాలను పరిశీలించి నట్లు చెప్పారు. గతంలో భద్రాది ఏరియా వైద్యశాలకు కాయకల్ప, నేషనల్ క్వాలిటీ అష్యూరెన్స్ సర్టిఫికెట్ రాగా.. ప్రసవాల్లో పలుమార్లు రాష్ట్రస్థాయిలో అవార్డులు సాధించినట్లు చెప్పారు. వైద్య సిబ్బంది సమష్టి కృషితో ముస్కాన్ వచ్చినట్లు చెప్పారు. వచ్చే నిధులతో మరింత అభివృద్ధి చేస్తామని చెప్పారు. ఈ నెల 14వ తేదీన నిర్వహించనున్న వైద్య ఆరోగ్య దినోత్సవం నిర్వహణకు అన్నిఏర్పాట్లు చేయాలని వైద్యది కారులను ఆదేశించారు. కార్యక్రమం నిర్వహణపై మినిట్ టు మినిట్ షెడ్యూల్ తయారు చేయాలన్నారు. ఆసుపత్రి అభివృద్ధికి సహకారాన్ని అందిస్తున్న జిల్లా కలెక్టర్ ను వైద్యాధికార్లు అభినందించి పూల మొక్కను అందచేశారు. ఈ కార్యక్రమంలో వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా లక్ష్మణ్ రావు, కొతగూడెం ఏరియా ఆసుపత్రి పర్యవేక్షకులు డా కుమారస్వామి, జిల్లా వైద్యాధికారి డా శిరీష, ఆసుపత్రుల సమన్వయ అధికారి, డాక్టర్ రవిబాబు, భద్రాచలం ఏరియా ఆసుపత్రి పర్యవేక్షకులు డాక్టర్ రామ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు మరింత చేరువయ్యేందుకే సుపరిపాలన : కలెక్టర్ శశాంక



**మహబూబాబాద్ జూన్ 7(మనం ప్రతినిధి):** తెలంగాణ ప్రభుత్వం పాలనలో తీసుకొచ్చి పరిపాలనలో సంస్కరణల ద్వారా ప్రజలకు మరింత సేవలందించా లన్నదే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశం అని జిల్లా కలెక్టర్ శశాంక అన్నారు.బుధవారం ఐడిఓసిలోని కలెక్టర్ సమావేశ మందిరంలో రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల కార్యక్రమాలలో భాగంగా జూన్ 10వ తేదీన నిర్వహించే తెలంగాణ సుపరిపాలన దినోత్సవం అదేవిధంగా జూన్ 11వ తేదీన తెలంగాణ సాహిత్య దినోత్సవం జూన్ 14వ తేదీన తెలంగాణ వైద్య ఆరోగ్య దినోత్సవం కార్యక్రమాల నిర్వహణలపై అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పరిపాలనలో సంస్కరణలు ప్రవేశపెట్టి వాటి ఫలితాలు ప్రజలకు అందించాలని గొప్ప ఉద్దేశంతో ప్రజాప్రతినిధుల కోరిక మేరకు మున్సిపాలిటీలు మండలాలు గ్రామపంచాయతీలు ఏర్పాటు చేసుకోవడం జరిగిందని వాటి పనితీరు మెరుగుపరచడం సకాలంలో ప్రజలకు అందజేసినందున తెలంగాణ సుపరిపాలన దినోత్సవం ఆవశ్యకతను తెలియజేస్తూ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. సిరోలు ఇనుగుర్తి మండలాలుగా ఏర్పడినాయని అంతకుముందు తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తొలి దశలో మహబూబాబాద్ జిల్లాలో చిన్న గూడూరు, గంగారం, పెద్ద వంగర , దంతాలపల్లి మండలాలు ఏర్పడినట్లు, కొత్తగా మున్సిపాలిటీలు ఏర్పడినట్లు తెలియజేయాలన్నారు.అంతకుముందు కొత్తగా ఏర్పడిన మండలాల పరిధిలోని గ్రామాల ప్రజలు ఎదుర్కొన్న ఇబ్బందులను తెలియజేయాలని అధికారులకు చెప్పారు.అదేవిధంగా ఆయా మండలాలు ఏర్పడిన నాటినుండి చేపట్టిన అభివృద్ధిని కూడా వివరించాలన్నారు.జూన్ 11వ తేదీన తెలంగాణ సాహిత్య దినోత్సవం కార్యక్రమం నిర్వహిస్తున్నందున కవులను ఎంపిక చేయాలని అందుకు సహిత్యాభిమానుల సహకారంతో అధికారులు కమిటీ గా ఏర్పడి కవులను ఎంపిక చేయాలని అధికారులను ఆదేశించారు. కవి సమ్మేళనం కార్యక్రమాన్ని ఐ డి ఓ సి లోని గార్డెన్ లో నిర్వహించాలన్నారు.తెలంగాణ వైద్య ఆరోగ్య దినోత్సవాన్ని జూన్ 14వ తేదీన నిర్వహిస్తున్నందున నాడు నేడు ప్రగతిని తెలియజేయాలన్నారు వైద్య పరంగా జిల్లా ఎంత పురోగతి చెందినదో వివరించాలన్నారు మెడికల్ కళాశాల నిర్మించుకున్నామని నర్సింగ్ కళాశాల ఏర్పాటు చేసుకున్నామని అదేవిధంగా పడకల సంఖ్య పెరగడం అత్యాధునిక వైద్య సౌకర్యాలు అందుబాటులోకి రావడం కెసిఆర్ కిట్ ప్రవేశపెట్టడంతో సాధారణ ప్రసవాలు పెరగడం ప్రభుత్వం పై నమ్మకం పెంచేందుకు వైద్యాధికారులు అత్యధికంగా సేవలందించడం వంటివి వివరించాలన్నారు అదేవిధంగా బస్తి పల్లె దవకాన ఆవశ్యకతను వివరించాలన్నారు సబ్ సెంటర్ల ఏర్పాటు చేసుకోవడం వైద్యాన్ని ప్రజల చెంతకు తీసుకెళ్లడంలో ఇదొక వినూత్న కార్యక్రమంగా తెలియజెప్పాలన్నారు.జూన్ 20వ తేదీన నిర్వహించే తెలంగాణ విద్యా దినోత్సవం కార్యక్రమం పై మాట్లాడుతూ బడిబాట లో గుర్తించిన విద్యార్థుల సంఖ్య వివరించాలని అంగన్వాడి నుండి ప్రైవేట్ పాఠశాలల నుండి ఎంతమంది విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్చారో వివరాలు తెలియ చేయాలన్నారు అదే విధంగా విద్యార్థులకు అందజేస్తున్న యూనిఫార్మ్స్ పాఠ్యపుస్తకాలు సక్రమంగా అందుతున్నట్లు తెలపాలన్నారు. మన ఊరు మనబడి అభివృద్ధి కార్యక్రమంతో జిల్లాలో చేపట్టిన 316 పాఠశాలల పనులు తెలియజేస్తూ విద్యార్థులకు కల్పించిన సౌకర్యాలను తెలపాలన్నారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అభిలాష అభినవ్ డేవిడ్ జెడ్పి సీఈవో రమాదేవి డిఆర్డిఓ పిడి సన్యాసయ్య జిల్లా విద్యాధికారి రామారావు వైద్యశాఖ అధికారి హరీష్ రాజు, సహకార శాఖ అధికారి ఖుర్షీద్, డి పి ఆర్ ఓ శ్రీనివాసరావు, దశాబ్ది ఉత్సవాల నోడల్ అధికారులు సూర్యనారాయణ, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ బ్రీజ్ భూషణ్ ను వెంటనే అరెస్ట్ చేసి పదవి నుండి తొలగించాలి

## పివైఎల్, పిడిఎస్‌యు, పిఓడబ్ల్యు. ఏఐకేఎంఎస్. ఐఎఫ్టియు డిమాండ్




**ఇల్లందు, జూన్ 07 (మనం న్యూస్):** ఇల్లందు పట్టణ పరిధిలోని న్యూ డెమోక్రసీ కార్యాలయంలో బుధవారం చింత నరసింహారావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సదస్సులో పి వై ఎల్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు దేశెట్టి సాయి రెడ్డి. ఇందూరి సాగర్. ఏఐకేఎంఎస్ రాష్ట్ర నాయకులు నాగేశ్వరరావు. ఐ ఎఫ్ టి యు . జిల్లా కార్యదర్శి సారంగపాణి. పి ఓ డబ్ల్యు రాష్ట్ర నాయకురాలు చింతా రజిత. పిడిఎస్ యు. జిల్లా కార్యదర్శి ఇరుప రాజేష్. న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు యాకన్న. లు కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ మహిళ మల్లయోధులను లైంగికంగా వేధింపులకు పాల్పడుతున్న బిజెపి ఎంపీ బ్రీజ్ భూషణ చరణ్ సింగ్ ను వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. గత నాలుగు నెలల నుండి దేశ రాజధాని ఢిల్లీ నడిబొడ్డులో మహిళా మల్ల యోధులు చేస్తున్న నిరసనలకు దేశంలోని అన్ని ప్రజా సంఘాలు,ప్రజలు మద్దతుగా నిలిచారని ఐనా ఇంతవరకు బీజేపీ యంపి పై ఎలాంటి చర్యలు తీసుకోలేదని విమర్శించారు. ఇప్పటికే బ్రిజ్ భూషణ చరణ్ సింగ్ పై దాదాపు 40 రకాల కేసులు నమోదయి ఉన్నాయని తెలిపారు. తనని వెంటనే అరెస్టు చేసి ఎంపీ పదవి నుండి తొలగించి, కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. అనంతరం నోటికి నల్ల గుడ్డలను కట్టుకొని నిరసన తెలిపారు. ఈకార్యక్రమంలో పాల్గొన్నారు.రైతు-కూలీ, కార్మిక, విద్యార్థి,యువజన, మహిళా సంఘాల నాయకులు కోలా లక్ష్మీనారాయణ,పర్శిక రవి,తిరుపతి, సామపాపన్న,కే. సైదులు,కల్తీ కోటమ్మ, కూరపాటి పద్మ,జి. సదయ్య,మండల వెంకన్న,రాసాల లింగం,వాంకుడోత్ మోతిలాల్,కే.రవి, మూడుమాలు,బి. మంగ్యా,ఎల్. చిన్నస్వామి,టీ.లాలు తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో పర్యటించిన మోహన్ నాయక్

## పుస్తెలు మెట్టెలు అందచేత

## మాధారంలో పార్టీ దిమ్మె ఆవిష్కరించిన పార్టీ జిల్లా నాయకులు





**కారేపల్లి రూరల్, జూన్7 (మనం న్యూస్)** ;ఖమ్మం జిల్లా బీజేవైఎం నాయకులు, వైరా నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ నాయకులు కాట్రావత్ మోహన్ నాయక్ బుధవారం మండలంలో పర్యటించారు. మండల పరిధిలోని రొట్టమాకురేవు గ్రామానికి ఈసం గాదెరాజు, సుశీల దంపతుల కుమార్తె ఈసం అనూష వివాహానికి పుస్తె, మెట్టెలు వితరణగా అందజేశారు. అనంతరం మండల పరిధిలోని మాదారం గ్రామంలో బిజెపి నాయకులు కొండపల్లి ప్రదీప్ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన భారతీయ జనతా పార్టీ దిమ్మెను జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య శ్యాంసుందర్ రాథోడ్ తో కలిసి నాయకులు ఆవిష్కరించారు. నాయకులు స్థానిక రామాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా శ్యామ్ రాథోడ్ మాట్లాడుతూ దేశంలో మోడీ, రాష్ట్రంలో బండి సంజయ్ నాయకత్వాన్ని ప్రజలు ఆదరిస్తున్నారని. దేశంలో ఔర్ ఏక్ బార్ మోది సర్కార్, ఈసారి తెలంగాణలో బిజెపి సర్కార్ రానుంది అన్నారు. నియోజవర్గంలోను ప్రజలందరూ బిజెపి ఆదరించాలన్నారు. పుస్తెలు, మెట్టెలు అందజేయడం చాలా సంతోషంగా ఉందని, మండలంలో పేద మహిళల వివాహానికి తన వంతు సహాయంగా ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నాని, రాబోయే కాలంలో సైతం మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతానని ప్రజలందరికీ అండగా ఉంటానని ఈ సందర్భంగా మోహన్ నాయక్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఐటి సెల్ కన్వీనర్ బిపి నాయక్, వైరా నియోజకవర్గ ఇన్చార్జ్ నెల్లూరి కోటేశ్వరరావు, మండల అధ్యక్షుడు దనసరి శ్రీను, బిజెపి జిల్లా అధికార ప్రతినిధి కల్తీ రాంప్రసాద్, బీజేవైఎం మండల అధ్యక్షుడు వినోద్, కార్యదర్శి తురక అనిల్, మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు సువర్ణపాక, జ్యోతి నాయకులు పోదెం రామ్మూర్తి, ఈసాల రాంబాబు, భూక్యా సుజాతా, వట్టం నాగేశ్వరరావు, కొండపల్లి ప్రదీప్ కుమార్, అవినాష్ రాయల శ్రావణ్, సురేష్, శ్రీను నాయక్, అశోక్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.